మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 80 | 14 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## మున్సిపల్ ఫలితాల్లో
# కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం

02



## రూ.10,000 కోట్ల
# ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

- రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు
- మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి.

మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికల్లో
# బిజెపి బలపడింది

ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం

కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం

ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



**హైదరాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు.

## సంగారెడ్డి,సదాశివపేటలో కాంగ్రెస్ హవా

విజయంపై జగ్గారెడ్డి హర్షం

**సంగారెడ్డి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించు కున్నారు. ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు.



## మున్సిపల్ ఎన్నికల్లో అధికారం
# కాంగ్రెస్ హవా

అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా

64 మున్సిపాలిటీలతో ముందంజ

13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్

7 కార్పొరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు

నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం

కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ

బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్)**

: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది.

మిగతా 2లో

## ముగిసిన మున్సిపల్
# ఎన్నికల ఫలితాలు

- అధికార కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- అత్యధిక స్థానాలతో ముందున్న కాంగ్రెస్

02




## మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ విజయ ఢంకా

- 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం
- గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి

02



## ప్రజాభిమానమే
# విజయానికి కారణం

అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు

ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మిగతా 2లో



# 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు

ప్రభుత్వంపై

విశ్వాసం నింపిన ఫలితాలు

ప్రజల ఆకాంక్షలను

గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్

02



## బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి
# నోళ్లు మూయించాం

- అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం
- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది.



# బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లతెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్ హవా

మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పొరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది.

మొదటిపేజీ తరువాయి

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

**గద్వాల,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొందని పలితాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఆయాపార్టీల విజయం పరిశీలిస్తే...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 3, బీజేపీ 2, ఇతరులు 0), భువనగిరి ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5), చౌటుప్పల్ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),మోత్కూరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1),పోచంపల్లి ( వార్డుల సంఖ్య:13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 1,ఇతరులు

మొదటిపేజీ తరువాయి

# మున్సిపోల్స్‌లో భారీ విజయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్)**

ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

మొదటిపేజీ తరువాయి

# రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దుతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రజాభిమానమే విజయానికి కారణం

ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు

**నిజామాబాద్,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్‌ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజమాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

మొదటిపేజీ తరువాయి

# జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

:వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం చంద్రబాబు సాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన. కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ఎ÷-లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

## బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స

### బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్ - నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడు తుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్నానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

# కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

## - సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి

### -అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పు కొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు.

కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు..

# అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు

## ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు

**పార్వతీపురం,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

రంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు.డబ్బు డిమాండ్‌పై విసిగిపోయిన శివకుమార్.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ.. డీఎస్పీ డాక్టర్ కిషోర్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ట్రాప్ ఆపరేషన్‌కు రంగం సిద్ధం చేసింది. ఏసీబీ అధికారులు ముందుగా సాక్షుల సమక్షంలో నగదు నోట్లపై రసాయన పౌడర్ పూసి బాధితుడికి అందించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ముందుగా ఎ÷-లాన్ చేసిన విధంగా శివకుమార్ కానిస్టేబుల్ వీరబాబుకు రూ.15,000 నగదు అందజేశాడు. నగదు స్వీకరించిన వెంటనే అక్కడే గస్తీ కాస్తున్న ఏసీబీ అధికారులు దాడి చేసి కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో ఈయన చేతులకు పౌడర్ ఆనవాళ్లు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఎస్సై వెంకటేష్ సూచన మేరకు తాను డబ్బు తీసుకున్నట్లు కానిస్టేబుల్ వీరబాబు వెల్లడించినట్లు సమాచారం.అనంతరం ఎస్సై వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. డబ్బు డిమాండ్ చేసిన ఆధారాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే లంచం వ్యవహారంలో చిక్కుకోవడం స్థానికంగా చర్చనీయాంశ మైంది. అక్రమ సంబంధం కేసును సర్దుబాటు పేరుతో డబ్బులు డిమాండ్ చేయడం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని ఒత్తిడి తేవడం వంటి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

# పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

## రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించాలి

### గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు పునరావృతం కారాదు - శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణను వర్చువల్‌గా ప్రారంభించిన పవన్

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పవన్ కల్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు పవన్ కల్యాణ్..శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతామని.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.



# 19 నుంచి శుభముహూర్త కాలం

## ఎప్రిల్ 29 వరకు ఉంటాయయంటున్న పండితులు

**కాకినాడ,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహూర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

# శివరాత్రి 15 ఆదివారమే

## తేల్చి చెప్పిన పండితులు

**శ్రీశైలం,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# బుచ్చయ్య తాతా అంటూ లోకేశ్ పలకరింపు

## సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వివాదం

## సెల్ఫీ వీడియో ద్వారా హర్షవీణ వాదనలు

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన వివాదంపై బాధితురాలు హర్షవీణ మరోసారి వీడియోను విడుదల చేశారు. హర్షవీణ ఒక సెల్ఫీ వీడియో ద్వారా తన వాదనలను వివరించారు. జనసేన కమిటీ ముందు హాజరుకావాలన్న ఎలాంటి సమాచారం తనకు ఇవ్వలేదని. కమిటీ సభ్యుడు శివశంకర్‌ను ఫోన్‌లో సంప్రదించారని, అలాగే తన వాదనలను, ఆధారాలను పెన్ డ్రైవ్‌లో పంపిన విషయాన్ని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3న జనసేన నేత శివశంకర్ వాట్సాప్ మెసేజ్‌ను బయటపెట్టారు హర్షవీణ.. కమిటీ సభ్యులలో ఎవ్వరూ ఆమెను సంప్రదించలేదని వెల్లడించారు. కమిటీ పిలిస్తే హాజరుకావడానికి సిద్ధంగా ఉన్నందున 'కమిటీ ముందు హాజరుకావాలని ఎవరు చెప్పారో స్పష్టంగా వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు.. అలాగే, పవన్ కల్యాణ్‌కు తన వాదనను అందించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు హర్షవీణ.. చివరగా, తప్పు చేసినవారిని తగిన శిక్ష తీసుకోవాలని హర్షవీణ డిమాండ్ చేశారు.

# అడ్డంగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి

## మండిపడ్డ టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేసే ఓ క్రిమినల్ అంబటి రాంబాబు అంటూ ÷ర్ అయ్యారు. అన్ని వర్గాల ప్రజలను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని మండిపడ్డారు. అరాచక శక్తులకు కులం కార్డు తీసే అర్హత లేదన్నారు.బీసీలు, ఆర్యవైశ్యులను అడ్డగోలుగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి రాంబాబు' అని అనురాధ విమర్శించారు. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాపులతో పాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిందే కాకుండా తగ్గేదేలే అంటూ సైగలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసే రాంబాబుకు.. కుటుంబ సభ్యులు ఆనాడే గడ్డిపెట్టి ఉంటే, నేడు వారు రో÷-డడెక్కాల్సిన పని ఉండేది కాదని పంచుమర్తి అనురాధ హితవుపలికారు. కాపులు తాగుబోతులంటూ అంబటి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా అనురాధ మీడియాకు వినిపించారు.

# తోటి మిత్రుని తొలి వర్ధంతి కీ సేవా కార్యక్రమలు

**దండేపల్లి పిబ్రవరి-13(నేషనలిస్ట్ వాయిస్ )**

గత సంవత్సరం మంచిర్యాల జిల్లా గుడిపేట లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దండేపల్లి మండలం పాత మామిడిపల్లి కీ చెందిన జంజిరాల ఫణిందర్ వర్మ మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సెకండారి పాఠశాలలో ఫణింద్ర వర్మతో చదువు కున్న విద్యార్థులు సేవా కార్యక్రమలు చేపట్టారు ముందుగా పాఠశాలలోని విద్యార్థులకు బుక్స్ పెన్నులు పరీక్ష మెటీరియలు పంపిణి చేసి మధ్యాహ్నం కోడి మాంసంతో భోజనాలు ఏర్పాటు చేశారు మరియు గ్రామంలో పలు సేవా కార్యక్రమలు చేపట్టారు ఈకార్యక్రమం లో పూర్వవిద్యార్థులు మరియు కుటుంబసభ్యులు గ్రామస్తులు మిత్రులు పాల్గొన్న

# చండూరు మున్సిపల్ హస్తగతం చైర్మన్ పీఠం శ్రీనివాసునిదే

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 13**



స్నేహం నిండిన మనసుతో నడిచే వాడే,
సత్యం మార్గంలో వెలుగులు నింపే వాడు.
కష్టాల మబ్బులు కమ్ముకున్నా
ధైర్యంగా ముందుకు సాగుతాడు.
సంకల్పం అనే శక్తితో
సఫలత శిఖరాలు అధిరోహిస్తాడు.
నవ్వు వెనుక నిగూఢమైన నమ్మకం,
మాటలలో మధురమైన మాధుర్యం.
అందరికీ ఆదర్శంగా నిలిచే
అతడే మన శ్రీనివాస్.
శ్రీవత్సలా... నీ చిరునవ్వు,
నుడికారంలా మనసుకు హాయినిచ్చు
సదా సంతోషంతో సాగాలి నీ ప్రయాణం,
శ్రీను... నీ జీవితం ఒక కావ్యమయం.

మున్సిపల్ ఎన్నికలలో చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులకు గాను 1 వార్డు సిపిఐ, 3 వార్డులు బిఆర్ఎస్, 6 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. మునుగోడు శాసనసభ్యు లు రాజగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు కోడి శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు.ఎన్నికలలో 10 వార్డులలో పూర్తి బాధ్యతలు తీసుకొని విజయంలో కీలక భూమిక నిర్వహించాడు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

## - గ్రామ సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 13 (నేషనలిస్ట్ వాయిస్)**

దేవదారికుంట తాండ గ్రామంలో మూడవత్ బామిని ఆ% మెగ్య వయసు రిత్యా ఆకస్మాతుగా మృతి చెందింది .మృతి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్ మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి, మృతురాలి కుమారులు తిరుపతి, పాండు గారికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని, అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రు, వార్డు మెంబర్లు బాల్ రాం, బుజ్జి భీముడు, లక్ష్మీ దస్రూ, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత హెల్త్ శిబిరానికి భారీ స్పందన

**బయ్యారం,(నేషనలిస్ట్ వాయిస్),ఫిబ్రవరి 13.**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో తినేత్రి ఫౌండషన్,శంకరా ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.మండల కేంద్రంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత పరీక్షలు నిర్వహించారు. శుక్లాలు వున్న వారికి కంటి అద్దాలు వాడాలని,కొంతమందిని సర్జరీ కోసం ఉచితంగా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని డాక్టర్ జక్కుల శోభన్ బాబు తెలిపారు.మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకున్నందుకు సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,వార్డు సభ్యురాలు, పెద్దినేని శాంత,వెంకటేశ్వరరావు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దిని వెంకటేశ్వర్లు,నందగిరి వెంకటేశ్వర్లు,రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరు సూర్యనారాయణ,తగిర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు

## నేటి యువత సరోజినీ నాయుడు ను ఆదర్శనంగా తీసుకోవాలి

**దండేపల్లి పిబ్రవరి-13(నేషనలిస్ట్ వాయిస్)**





భారత కోకిల, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు శ్రీమతి సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా జరుపుకునే ఆంగ్ల భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని దండేపల్లి మండలం గుడిరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లూరి శ్రీనివాస్ శ్రీమతి సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలను అలంకరించారు అనంతరం విద్యార్థులకు క్విజ్ పోస్టర్ మేకింగ్ వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సరోజినీ నాయుడు (1879–1949) ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి మరియు రాజకీయ నాయకురాలు, ఈమెను 'భారత కోకిల' (Nightingale of India) అని పిలుస్తారు. హైదరాబాద్‌లో జన్మించిన ఈమె, భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన మొదటి భారతీయ మహిళ (1925) మరియు స్వతంత్ర భారతదేశంలో ఒక రాష్ట్రానికి (యునైటెడ్ ప్రావిన్సెస్) గవర్నర్‌గా పనిచేసిన మొదటి మహిళ. గాంధీజీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమాలలో, ముఖ్యంగా క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు మల్లూరి శ్రీనివాస్ ఆంగ్ల భాషోపాధ్యాయులు గౌరవనీయులు బండారి శ్రీనివాస్ ఉపాధ్యాయులు బి రాజశేఖర్ ఎం అనిత సల్మా పి లచ్చన్న కే నరేందర్ ఏ ఖండు మొదలగు వారు పాల్గొన్నారు.

# ధర్మపురి కౌన్సిలర్లను సన్మానించిన పీఎస్ఆర్

**వెల్గటూర్ ఫిబ్రవరి13 (నేషనలిస్ట్ వాయిస్)**

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో 15 స్థానాలకు గాను 15 స్థానాల్లో అఖండ విజయాన్ని సాధించిన కౌన్సిలర్స్ అందరూ శుక్రవారం మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటీ శ్రీనివాసరావు(పీ ఎస్ ఆర్) ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు(పీ ఎస్ ఆర్) నూతనంగా గెలుపొందిన 15 మంది కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ప్రజలకు సుపరిపాలన అందించి ప్రజల నుంచి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.అదే విధంగా పట్టణ అభివృద్ధి కి కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పొనుగోటీ శ్రీనివాసరావు వారికి భరోసా ఇచ్చారు.



# విద్యార్థులకు కంటి పరీక్షలు

**బుగ్గారం ఫిబ్రవరి13 (నేషనలిస్ట్ వాయిస్)**

మండలంలోని బుగ్గారం, గోపులాపూర్, సిరికొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు శుక్రవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 269 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యాధికారి తిరుపతి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళ జోడు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఉమా మహేశ్వరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ సి ఆర్ పి పురుషోత్తం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## గ్రామ సర్పంచ్ పి నాగరాజు

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 13 (నేషనలిస్ట్ వాయిస్)**

కల్వకుర్తి మండల పరిధిలోని వేపూర్ గ్రామం పంచాయతీ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పి నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని గ్రామ సర్పంచ్ సూచించారు. గ్రామంలో చెత్తాచెదారం వేయకుండా ఎప్పటికప్పుడు పొడిచిత్త తడి చెత్త వేరువేరు చేయాలని సూచించారు ఇండ్ల మద్యాల ఖాళీ స్థలాల్లో పిచ్చి మోక్కలు మోలవకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంత తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్డి లేని ప్రతి ఒక్కరు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు ఇస్తారని తప్పనిసరిగా కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఉపసర్పంచ్ కృష్ణయ్య వార్డు సభ్యులు ప్రజలు యువకులు పాల్గొన్నారు



# ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికలు

## భారత రాష్ట్ర సమితి అధికారం పొందింది

**పటాన్చెరు / (నేషనలిస్ట్ వాయిస్) :**

ఇంద్రేశం మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ఫలితాలు ప్రకటమయ్యాయి. మొత్తం 18 వార్డుల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్/టిఆర్ఎస్) 9 వార్డుల్లో విజయం సాధించి అధికారాన్ని స్వాధీనం చేసుకుంది.కాంగ్రెస్ 6 వార్డులు, బీజేపీ 2 వార్డులు, స్వతంత్ర అభ్యర్థి 1 వార్డు గెలిచారు. ఈ ఫలితాలు స్థానిక రాజకీయాల్లో బీఆర్ఎస్ బలాన్ని తెలియజేస్తున్నాయి.

**పూర్తి విజేతల జాబితా**

ఇంద్రేశం మున్సిపాలిటీలోని 18 వార్డుల విజేతల వివరాలు:మల్లేపల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్)సర్రోల్ల లావణ్య (స్వతంత్ర)ప్రియాంక రెడ్డి (బీజేపీ)మన్నె లక్ష్మి (కాంగ్రెస్)పట్లోళ్ల లతారెడ్డి (బీఆర్ఎస్)అంతిరెడ్డి (టిఆర్ఎస్)రమేష్ (టిఆర్ఎస్)ప్రమీల (టిఆర్ఎస్)రమేష్ (టిఆర్ఎస్)శివకుమార్ గౌడ్ (కాంగ్రెస్)అంబలి (టిఆర్ఎస్)పట్లోళ్ల హరీష్ రెడ్డి (టిఆర్ఎస్)పట్లోళ్ల అంజలి రెడ్డి (టిఆర్ఎస్)రాచమల్ల శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్)సరిత భుజంగారెడ్డి (కాంగ్రెస్)కిరీటాల లక్ష్మీ (బీజేపీ)పాశం ఊర్మిళ వెంకటరెడ్డి (టిఆర్ఎస్)సద్గురు భూపాల్ గౌడ్ (కాంగ్రెస్)

**పార్టీల వారీగా విజయాలు**


భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్/ టిఆర్ఎస్ ): 9 వార్డులు (వార్డులు 5,6,7,8,9,11,12,13,17)కాంగ్రెస్: 6 వార్డులు (1,4,10,14,15,18)బీజేపీ: 2 వార్డులు (3,16)స్వతంత్ర: 1 వార్డు (2)ఎన్నికల నేపథ్యం సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో ఈ ఎన్నికలు జరిగాయి. స్థానిక సమస్యలు, అభివృద్ధి విషయాలపై పోటీ స్పృహగా జరిగింది. బీఆర్ఎస్ బలమైన పట్టు కొనసాగింది, కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ఈ ఫలితాలతో మున్సిపాలిటీలో కొత్త నాయకత్వం ఏర్పడనుంది.



# హరితహారం చెట్లు నరికివేసిన కాచారం సర్పంచ్ గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు

**శంషాబాద్. ఫిబ్రవరి 13. నేషనలిస్ట్ వాయిస్ .**



శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో హరితహారం పథకం కింద గత పది సంవత్సరాలుగా పెంచిన చెట్లను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . శంషాబాద్ షాబాద్ రహదారి పై కాచారం చౌరస్తా వద్ద నుండి గ్రామంలోనికి వెళ్లే దారిలో 10 సంవత్సరాల క్రితం హరితహారం పథకం కింద మొక్కలను నాటి పెంచడం జరిగిందని గ్రామస్తులు దర్గా సత్తయ్య. శంకరయ్య. సిద్ధులు ప్రభాకర్ తదితరులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . ఏపుగా పెరిగిన చెట్లను నరికివేసిన గ్రామ సర్పంచ్ పి.రాంగోపాల్. గ్రామ కార్యదర్శి సుశీల బాయి. ఎండి అన్వర్ ఖాన్ ఇలా పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ప్రజలకు ఉపయోగపడే చెట్లను నరికి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాలుగా పెంచిన చెట్లను నరికి వేయడం పై ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తం అవుతున్నదని ఎందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

**నల్లగొండ,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**



రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

## అప్పుడే బేరసారాలు మొదలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది.కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

# జనగామలోనూ తప్పని హంగ్

**జనగామ,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 11 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. జహీరాబాద్, కేసముద్రం, కోహీర్, దేవరకద్ర, అలంపూర్, ఇస్నాపూర్, అమరచింత, జనగామ, ఆసిఫాబాద్, జమ్మికుంట, జిన్నారం, బోధన్, వేములవాడ, గద్వాల, ఆలియాబాద్ లో హంగ్ ఏర్పడింది. హంగ్ నేపథ్యంలో ఈ మున్సిపాలిటీల్లో స్వతంత్రులు కీలకం కానున్నారు. జనగామలో హంగ్ నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. దీంతో చైర్మన్ పీఠం కోసం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక మిగిలిన వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థిని పలువురు వ్యక్తులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 876 వార్డుల్లో గెలుపొందగా.. బీఆర్ఎస్ 462 వార్డుల్లో, బీజేపీ 138 వార్డుల్లో విజయం సాధించింది. ఇక గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది.

# పటాన్‌చెరులో చక్రం తిప్పిన గూడెం

## ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ గెలుపు

**సంగారెడ్డి,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

పఠాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ జోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో ఏ ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వార్డులు దక్కలేదు. గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం అయ్యాయి. గుమ్మడిదలలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందగా, గడ్డపోతారంలో కూడా స్పష్టమైన ఆధిక్యంతో పార్టీ విజయం సాధించింది. మిగిలిన మూడు మున్సిపాలిటీలైన ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారంలోనూ బీఆర్ఎస్‌కు అత్యధిక వార్డులు దక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి చక్రం తిప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరకుండానే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ గెలుపునకు విస్తృతంగా కృషి చేశారు. ఆయన మద్దతుతోనే బీఆర్ఎస్ ఈ ఐదు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# సంగారెడ్డి,సదాశివపేటలో కాంగ్రెస్ హవా

## విజయంపై జగ్గారెడ్డి హర్షం

**సంగారెడ్డి,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు. ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

# నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

## ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు

**నిజామాబాద్,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ - 8,బీఆర్ఎస్ - 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ - 8, బీఆర్ఎస్ - 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ - 10, బీఆర్ఎస్ - 1, ఇండిపెండెంట్ - 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ – గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ – చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ – కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆర్ఎస్ – బొమ్మల అనితవార్డు 5: బీఆర్ఎస్ – శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ – నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ – ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ – షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ – ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ – మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ – భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ – సీమ షెట్కర్ గెలుపొందారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

## అత్యధిక స్థానాలతో ముందంజలో సిపిఐ -హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు

**భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి.

# ఇబ్రహీంపట్నంలో ఎగిరిన గులాబీ జెండా

## 24 వార్డుల్లో 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ

**రంగారెడ్డి,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆర్ఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆర్ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు.గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ – ముత్యాల శ్యామల,2వ వార్డు: కాంగ్రెస్ – నీళ్ల భాను బాబు,3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి – దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ)4వ వార్డు: బీఆర్ఎస్ – కొంద్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆర్ఎస్ – జెర్కొని మమత రాజు,6వ వార్డు: కాంగ్రెస్ – మహమ్మద్ అమీనా బేగం,7వ వార్డు: బీఆర్ఎస్ – సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ – వర్థ్య రాందాస్,9వ వార్డు: కాంగ్రెస్ – దారు రాఘవేంద్రరావు,10వ వార్డు: కాంగ్రెస్ – విజయం దొంతర మోని భార్గవి,11వ వార్డు: బీఆర్ఎస్ – కొంద్రు శ్రీలత,12వ వార్డు: బీఆర్ఎస్ – కొండిగారి త్రిలోక్ కుమార్13వ వార్డు: కాంగ్రెస్ – ఇందూరి శ్రీనివాస్,14వ వార్డు: కాంగ్రెస్ – ఎదుల్లా విజయలక్ష్మి,15వ వార్డు: బీఆర్ఎస్– క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ),16వ వార్డు: బీఆర్ఎస్ – అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ),17వ వార్డు: బీఆర్ఎస్ – మడుపు లక్ష్మమ్మ,18వ వార్డు: బీజేపీ – సిద్ధం భానుప్రియ19వ వార్డు: బీఆర్ఎస్ – ఆకుల యాదగిరి,20వ వార్డు: బీఆర్ఎస్ – మంద జయ,21వ వార్డు: బీఆర్ఎస్ – చిలుక బుగ్గ రాములు,22వ వార్డు: కాంగ్రెస్ – కప్పరి స్రవంతి,23వ వార్డు: బీఆర్ఎస్ – నీలం శ్వేతా 24వ వార్డు: బీఆర్ఎస్ – గూడూరు గిరీశ్ గెలుపొందారు.

# సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

## 15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ

**పెద్దపల్లి,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ – ఈర్ల స్వరూప,2వ వార్డు : కాంగ్రెస్ – గాజుల రాజమల్లు,3వ వార్డు: బీజేపీ – కందునూరి సమత,4వ వార్డు: కాంగ్రెస్ – బిరుదు కృష్ణ,5వ వార్డు: కాంగ్రెస్ – గరిగే శోభారాణి,6వ వార్డు: కాంగ్రెస్ – బాకం సాయికిరణ్,7వ వార్డు: కాంగ్రెస్ – వర ప్రదీప్,8వ వార్డు: కాంగ్రెస్ – చింతల రాజు,9వ వార్డు: కాంగ్రెస్ – టికే ప్రభాకర్,10వ వార్డు: కాంగ్రెస్ – అంతటి పుష్పలత 11వ వార్డు: బీఆర్ఎస్ – కల్వల శంకరమ్మ,12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ – అమిరిశెట్టి శ్రావణి,13వ వార్డు: కాంగ్రెస్ – సిద్ధ తిరుపతి,14వ వార్డు: కాంగ్రెస్ – వేగోళం పద్మ,15వ వార్డు: కాంగ్రెస్ – గాదాసు మంజుల గెలుపొందారు.

# నా భార్య గెలుపు.. జనసేనానికి గిఫ్ట్

## విజయలక్ష్మి భర్త నాగేశ్వర రావు

**నల్గొండ,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డును జనసేన పార్టీ సొంతం చేసుకుంది. 60 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయ లక్ష్మి గెలుపొందారు. ఆమె విజయంపై భర్త నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మర్చిపోలేని రోజన్నారు. ఈ గెలుపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ అని అన్నారు. జనసేన అడుగులు తెలంగాణలో పడాలన్న జనసేనాని కోరికకు తామిస్తున్న బహుమతి ఇదేనని ఆయన చెప్పుకొచ్చారు. గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న తన భార్యను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టానని.. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. తెలంగాణలో జనసేన గెలుపు ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. దాని వెనక తమ కష్టం ఉందని చెప్పారు. తెలంగాణలో పవన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతర పోరాటం చేసినట్లు తెలిపారు. తన భార్యను గెలిపించినందుకు నేరేడుచర్ల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాగేశ్వరరావు.

# సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

## పోర్టుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం

### అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి 13(నేషనలిస్ట్ వాయిస్):**

జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హార్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

## రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

## మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

# కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

## పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా

**ఇస్లామాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

# చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

## వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి

**ఇస్లామాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

# చండూరులో హస్తం హవా

## 10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్

**నల్లగొండ,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్)**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆర్ఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు,3వ వార్డు: బీఆర్ఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి,4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ,5వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రెడ్డి మధు ,6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు,7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు. సిఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవావికారాబాద్,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొడంగల్, మద్దూర్, కోస్గి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. కొడంగల్‌లో 10 వార్డులు, మద్దూర్‌లో 9 వార్డులు, కోస్గిలో 8 వార్డులను కాంగ్రెస్ దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో వార్డులు -12 ఉండగా కాంగ్రెస్ – 10బీఆర్ఎస్ – 1 ఎంఐఎం – 1గెల్చుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో వార్డులు – 16 ఉండగా కాంగ్రెస్ – 9,బీఆర్ఎస్ – 6,ఇండిపెండెంట్ – 1,స్థానం గెలుచుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో వార్డులు -16 ఉండగా కాంగ్రెస్ – 8 గెల్చుకుంది.

# ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

## రోడ్డుప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం–రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచు కోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# నేరేడుచర్లలో జనసేన బోణీ

## 14వ వార్డులో గెలుపొందిన

## ఆరూరి విజయలక్ష్మి

**సూర్యాపేట,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరపున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.

# మహిళలంటే వైసిపికి గౌరవం లేదు

## సిఎం తల్లిపై అంబటి వ్యాఖ్యలు దుర్మార్గం

## మండలిలో అంబటి వ్యాఖ్యలపై లోకేశ్ ఆగ్రహం

## అంబటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా

## కేసులా అన్న బొత్స

## పరస్పర విమర్శలతో కొంత గందరగోళం

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో శుక్రవారం టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం రాజుకుంది. ఏపీ అసెంబ్లీ, మండలిలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై పెట్టిన తీర్మానంపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై శాసన మండలిలో దుమారం రాజుకుంది. అంబటి రాంబాబు వ్యాఖ్యలపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తల్లిని అంబటి రాంబాబు అవమానించారని లోకేశ్ ధ్వజమెత్తారు. ఈ విషయంలో ఆయనని వదలిపెట్టేది లేదని అన్నారు. సీఎం తల్లిని దారుణంగా అవమానిస్తే అది చిన్నమాట అవుతుందా? అని నిలదీశారు. అయితే, మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతుండగా.. విపక్షనేత బొత్స సత్యనారాయణ పలుమార్లు అడ్డుతగిలారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబును, ఆయన వ్యాఖ్యలను ప్రోత్సహిస్తే ఎలాగని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత తల్లి, చెల్లిని గౌరవించడం వైసీపీ నేతలకు చేత కాదన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి వైసీపీకి లేదని, కూటమి ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. జగన్ తల్లి, చెల్లి అయినా, ఇంకే మహిళ జోలికి వెళ్లినా తాము ఊరుకోమని హెచ్చరించారు. బెంగళూరులో ఉన్న జగన్.. అంబటి రాంబాబు ఏదో రెండు చిన్న మాటలు అన్నారని ఎలా అంటున్నారని లోకేశ్ ఫెర్ అయ్యారు. సీఎం తల్లిని దారుణంగా అవమానిస్తే అది ఏదో రెండు చిన్నమాటలా? అని దుయ్యబట్టారు. మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదని మండిపడ్డారు. అంబటి రాంబాబు చేసిన స్టేట్‌మెంట్ కరెక్టా, తప్పా స్పష్టం చేయాలని బొత్స సత్యనారాయణని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వైసీపీ నేత బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. అంబటి రాంబాబుపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. అంబటి రాంబాబును కించపరిచేలా మాట్లాడటంతోనే అంబటి అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే తప్పుగా మాట్లాడిన తన మాటలు వెనక్కి తీసుకుంటున్నట్లు వెంటనే తెలిపారని అన్నారు. చేసిన తప్పును క్షమించాలని అంబటి రాంబాబు కోరారని ప్రస్తావించారు. అలాంటి వ్యక్తిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచిపద్ధతేనా అని ప్రశ్నించారు. మరో వైసీపీ నేత ఇంటిపై పెట్రోల్ బాంబులు వేయడం సరైనదేనా అంటూ నిలదీశారు. తప్పు ఎవరు చేసినా తప్పు తప్పే... సమర్థించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అప్పుడు ఉన్న పరిస్థితుల్లో మాట్లాడానని క్షమించాలని అంబటి కోరారని అన్నారు. క్షమాపణలు చెప్పినా అంబటిని వేధిస్తున్నారని, చేసిన దానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అంబటి రాంబాబు తల్లి గురించి ఎవరు మాట్లాడారో బొత్స సత్యనారాయణ చెప్పాలని హోంమంత్రి వంగలపూడి అనిత సభలో డిమాండ్ చేశారు. అంబటిని దూషిస్తూ ఎవరైనా మాట్లాడినట్లు ఆధారాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. రెచ్చగొట్టేలా ఆయన దారుణంగా మాట్లాడారని ధ్వజమెత్తారు. తన కుక్కను కూడా టచ్ చేయలేరని, ఏ పోలీసు వస్తారో రానివ్వండి అంటూ అంబటి సవాల్ చేశారని ప్రస్తావించారు. తల్లి, చెల్లి గురించి రెచ్చగొట్టేలా మాట్లాడిన వ్యక్తిని పెద్దల సభలో వెనకేసుకొస్తారా అని ప్రశ్నించారు. అంబటిని వెనకేసుకుని వచ్చేందుకు వైసీపీ సభ్యులకు కనీసం సెన్స్ ఉందా? అని నిలదీశారు.. కాగా, అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదంతో శాసన మండలి కాసేపు వాయిదా పడింది..

# నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్

## బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న

## మంత్రి కేశవ్

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

2026–27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లాంఛనంగా బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో ఉదయం 11:15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు. బడ్జెట్ మొత్తం దాదాపు రూ.3.45–3.50 లక్షల కోట్లు ఉండే అవకాశముందని అంచనాలున్నాయి.. అయితే, బడ్జెట్‌కు ముందే.. అంటే రేపు ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో ఏపీ బడ్జెట్2026–27కు ఆమోదముద్ర వేయనుంది మంత్రివర్గం.. ఆ తర్వాత ఉదయం 11.10 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రారంభం కానుండగా.. 11.15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.. శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఏపీ బ్జడెట్ 2026–27 అభివృద్ధి, సంక్షేమ, మరియు ఎన్నికల హామీలను ప్రధానంగా దృష్టిపెట్టుకుని రూపొందించినట్టుగా తెలుస్తోంది.. ఈ బ్జడెట్‌లో అభివృద్ధి, సంక్షేమం, రైతు, మహిళల సంక్షేమం ప్రధానంగా ప్రాధాన్యం పొందనుంది. 'సూపర్ సిక్స్' హామీలలో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. వ్యయ ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించబోతుంది ప్రభుత్వం.. ఇక, రేపు మధ్యాహ్నం 12.50 కి వ్యవసాయ ప్రత్యేక పద్దును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.. శాసన మండలిలో వ్యవసాయ పద్దును మంత్రి నారాయణ ప్రవేశపెట్టబోతున్నారు..

# హైకోర్టులో పేర్ని నాని క్వాష్ పిటిషన్

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అవమానకరంగా దూషించారనే ఆరోపణలతో తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, పిటిషనర్‌పై నమోదైన కేసులన్నీ ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. ఈ సందర్భంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగించాలంటూ పేర్కొంది. లి.

# జగన్ మర్చంట్ ఆఫ్ డెత్

## మాజీమంత్రి సోమిరెడ్డి వ్యాఖ్య

**అమరావతి,ఫిబ్రవరి13(నేషనలిస్ట్ వాయిస్):**

ఏపీ అసెంబ్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డిని 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించారు. జగన్ మోహన్ రెడ్డికి విధ్వంసం, రాజకీయాలంటే ఇష్టమని ఎద్దేవా చేశారు. డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్నే తట్టి జగన్ అభినందిస్తారని దెప్పిపొడిచారు. న ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు పోరని సోమిరెడ్డి విమర్శించారు. బూతులు తిట్టిన వారిని పరామర్శిస్తారని, ర్యాలీలు చేపడతారని.. ఆ ర్యాలీల్లో ఒకరో ఇద్దరినో చనిపోయేలా చేస్తారని.. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అని అంటానని చెప్పారు. శవరాజకీయాలు చేసేందుకే జగన్ రాజకీయ పార్టీని స్థాపించారని విమర్శించారు. ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతల తల్లులను, తండ్రులను దూషించిన నేతలను ఆయన కనీసం కట్టడి చేయలేకపోయారన్ని ÷ర్ అయ్యారు. తల్లిదండ్రులను దూషించిన వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# ఇస్నాపుర్ మున్సిపాలిటీ 26వ వార్డుల ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఘట్టం

## ఒక్క ఓటుతో ఘనవిజయం సాధించిన కంజర్ల శ్రీవాణి!

## కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, ఇండిపెండెంట్ లు 4

**పటాన్చెరు / (నేషనలిస్ట్ వాయిస్) :**

ఇస్నాపుర్, ఫిబ్రవరి 13: సంగారెడ్డి జిల్లా ఇస్నాపుర్ మున్సిపాలిటీలో జరిగిన వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 వార్డుల్లో, బి ఆర్ ఎస్ 12 వార్డుల్లో, స్వతంత్రులు 4 వార్డుల్లో విజయం సాధించారు. మొత్తం 26 వార్డుల్లో ఘనంగా పోటీపడిన అభ్యర్థుల్లో కొందరు భారీ మెజారిటీతో, మరికొందరు కనీస మెజారిటీతో గెలిచారు.

# కోల్సావాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - బిఆర్ఎస్ నేత ఆనంద్ కుమార్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్, బేగంబజార్ :**

బేగంబజార్ డివిజన్ పరిధిలోని కోల్సావాడిలో నెలకొన్న స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని గోషామహల్ బిఆర్ఎస్ నేత ఆనంద్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు బస్తీలో పర్యటించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ గోడును ఆయనకు వెళ్లబోసుకున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక పవర్ బోర్వెల్ పనిచేయడం లేదని, త్వరలో వేసవికాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆనంద్ కుమార్ గౌడ్, బోర్వెల్‌కు వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరతానని చెప్పారు. గత ఏడాది కాలంగా డ్రైనేజీలు నిండిపోయి, మురుగునీరు వీధుల్లో పొంగిపొర్లుతోందని, దీనివల్ల వస్తున్న దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోయారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వారు తెలిపారు. దీనిపై ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే నూతన సీవరేజీ పైప్ లైన్ వేయించేలా చూస్తానని, దీనిద్వారా కోల్సావాడిలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బస్తీ వాసులు బజరంగ్ గోప్ యాదవ్, పవన్ యాదవ్, భగత్ యాదవ్, అనిల్ యాదవ్, పార్వతి బాయి యాదవ్, ఉషా బాయి యాదవ్ లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# లింగాల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**నాగర్ కర్నూల్, నేషనలిస్ట్ వాయిస్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలలో ఈరోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా భార్గవి విద్యాశాఖ మంత్రిగా మీనాక్షి ఆర్జెడిగా దీపిక కలెక్టర్గా భవ్య డిప్యూటీ కలెక్టర్గా జగన్ డీఈవోగా మమత డిప్యూటీ డిఈఓ గా సుధ ఎంఈఓ గా కురుమయ్య వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి శ్రీ బషీర్ అహ్మద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి కొండయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రేపు బౌరాపూర్ జాతరకు మంత్రి సీతక్క రాక

**నాగర్ కర్నూల్, నేషనలిస్ట్ వాయిస్**

మహాశివరాత్రి సందర్భంగా నల్లమల అభయారణ్యంలోని బౌరాపూర్లో జరిగే శివపార్వతుల కళ్యాణ వేడుకలకు రాష్ట్ర మంత్రి సీతక్క 15 న హాజరుకానున్నారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం జరిగే ఈ ఉత్సవాల్లో ఆమె పాల్గొంటారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఆదివాసుల ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన

## - గ్రామ సర్పంచ్ విజయకృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం లో భాగంగా లింగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో మొత్తం 34 శాంక్షన్ కావడం జరిగినది ఇందులో 20 ఇల్లు స్లాబు పూర్తిగా చేయడం జరిగినది .మిగతావి ప్రోగ్రస్ లో ఉన్నవి ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయకృష్ణ, కార్యదర్శి వెంకటేష్ ఇంద్రమ్మ ఇందిరమ్మ ఇల్లు ఏఈ గాయత్రి బెనిఫిషర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది



# మహాశివరాత్రి శివనామస్మరణతో పులకించనున్న పుడమి

## ఆధ్యాత్మికత, విజ్ఞానాల సమ్మేళనం ఈ పర్వదినం

**నేషనలిస్ట్ వాయిస్, హైదరాబాద్ :**

**హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, విశిష్టమైన పర్వదినం 'మహాశివరాత్రి'. మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే ఈ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, జీవాత్మ పరమాత్మలో లీనమయ్యే అద్భుతమైన ఆధ్యాత్మిక సమయమని పురాణాలు ఘోషిస్తున్నాయి. శివపార్వతుల కళ్యాణం జరిగిన రోజని కొందరు, శివుడు ఆదిలింగ రూపంలో ఆవిర్భవించిన రోజని మరికొందరు భక్తులు ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.**

**ముక్కంటి సేవలో మూడు స్తంభాలు...**

శివరాత్రి పర్వదినాన భక్తులు ప్రధానంగా మూడు నియమాలను పాటిస్తారు:

**ఉపవాసం:** ఆహారాన్ని త్యజించి, ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవడం ద్వారా మనస్సును నిర్మలం చేసుకోవడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**జాగరణ:** రాత్రంతా నిద్రపోకుండా శివ నామస్మరణ చేయడం ద్వారా అజ్ఞానం అనే చీకటిని తొలగించుకుని జ్ఞానాన్ని పొందడం.

అభిషేకం: 'అభిషేక ప్రియుడు శివుడు' అన్న నానుడికి తగ్గట్లుగా.. పాలు, పెరుగు, తేనె, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేయడం వల్ల మనసులోని కల్మషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

లింగోద్భవ కాలం - పరమ పవిత్రం...

శివరాత్రి రోజు రాత్రి 12 గంటల సమయాన్ని 'లింగోద్భవ కాలం' అని పిలుస్తారు. ఈ సమయంలో పరమేశ్వరుడిని దర్శించుకోవడం లేదా పూజించడం వల్ల అత్యంత పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మారేడు దళాలతో (బిల్వ పత్రాలు) పూజించడం వల్ల జన్మజన్మల పాపాలు హరిస్తాయని ప్రతీతి. శాస్త్రీయ కోణం: ప్రకృతితో అనుసంధానం శివరాత్రికి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు శాస్త్రీయ నేపథ్యం కూడా ఉంది. ఈ రోజున భూమి యొక్క ఉత్తరార్ధగోళంలో గ్రహాల స్థితి కారణంగా మానవ శరీరంలోని కుండలినీ శక్తి సహజంగానే పైకి ప్రవహిస్తుంది. అందుకే వెన్నుముక నిటారుగా ఉంచి జాగరణ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని 'ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు' తెలిపారు. రోజంతా "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రాన్ని పఠించడం ద్వారా అనంతమైన పుణ్యాన్ని



పొందవచ్చునని పండితులు సూచిస్తున్నారు. రేపు తెల్లవారుజాము నుంచే శివాలయాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారుమోగనున్నాయి.

# తొర్రూరు కోటపై గులాబీ జెండా..

# హస్తం పార్టీకి గట్టి దెబ్బ!

**నేషనలిస్ట్ వాయిస్, తొర్రూరు :**

రాజకీయాల్లో మాటల కంటే ఫలితాలే గట్టిగా మాట్లాడుతాయని తొర్రూరు మున్సిపల్ ఎన్నికల తీర్పు మరోసారి నిరూపించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి తన పట్టును నిలబెట్టుకోగా, అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు ఒక చేదు నిజంలా మారాయి. సామాన్య ఓటరు గులాబీ జెండాకు జై కొడుతూ, కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ కొట్టారు.

**నిరుద్యోగుల గర్జన.. బ్యాలెట్‌లో ఆగ్రహం...**

"రాహుల్ గాంధీ ఇచ్చిన నోటిఫికేషన్ల హామీ ఏమైంది?" అన్న నిరుద్యోగుల ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పలేకపోయింది. అశోక్ నగర్ ఆశల నుంచి తొర్రూరు వీధుల దాకా యువత కాంగ్రెస్ వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నిరసన కాంగ్రెస్ ఓటు బ్యాంకును భారీగా దెబ్బతీసింది.

**అన్నదాత ఆవేదన: 'రైతు భరోసా' ఎక్కడ?**

యూరియా కొరతతో రైతులు పడ్డ ఇబ్బందులు, సాగునీటి కష్టాలు ఈ ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించాయి. 'రైతు భరోసా' పేరుతో ఊరించిన కాంగ్రెస్ ప్రభుత్వం, గడువు ముగిసినా నిధులు విడుదల చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో ఉన్న అన్నదాతకు భరోసా ఇవ్వలేని హస్తం పార్టీకి, నాగలి పట్టిన రైతే చరమగీతం పాడాడు.

ఆరు గ్యారెంటీలు - అమలుకాని కలలు!

ఆరు గ్యారెంటీలను నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజలకు, అవి 'అమలుకాని కలలు' అని అర్థం కావడానికి ఎంతో సమయం పట్టలేదు. క్షేత్రస్థాయిలో కరెంట్ కోతలు, మౌలిక సదుపాయాల లేమి కాంగ్రెస్ ఇమేజ్‌ను పూర్తిగా దెబ్బతీశాయి. అబద్ధపు హామీలతో రోజులు గడపలేరని తొర్రూరు ఓటర్లు స్పష్టమైన తీర్పునిచ్చారు.

**నమ్మక ద్రోహంపై నిరసన**

అధికారం దక్కగానే క్షేత్రస్థాయిని మర్చిపోయిన కాంగ్రెస్ నేతలకు ఈ ఫలితాలు ఒక గట్టి గుణపాఠం. "ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు కేవలం ఒక మున్సిపల్ ఓటమి కాదు.. అది ప్రభుత్వ వైఫల్యంపై ఇచ్చిన అభిశంసన" అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నిరుద్యోగుల ఆగ్రహం, రైతుల కన్నీరు తోడైతే ఎంతటి అధికార పార్టీ అయినా కుప్పకూలక తప్పదని తొర్రూరు తీర్పు రుజువు చేసింది.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం

## హుస్నాబాద్ కాంగ్రెస్కు 16 సీట్లు బీఆర్ఎస్‌కు 4 సీట్లు బీజేపీ డిపాజిట్ గల్లంతు

**హుస్నాబాద్ ఫిబ్రవరి 13 నేషనలిస్ట్ వాయిస్**




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది. హుస్నాబాద్ మున్సిపాలిటీ 20 వార్డుల మున్సిపల్ ఎన్నికల లెక్కింపు శుక్రవారం నిర్వహించగా... మొదటి రౌండ్‌లోనే కాంగ్రెస్ అభ్యర్థులు ఆకర్షణీయమైన మెజారిటీలతో ఆధిక్యంలో ముందుండటంతో పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.మొదటి రౌండ్‌లో జరిగిన లెక్కింపులో భాగంగా 1వ వార్డు చెన్నబోయిన అనూష (కాంగ్రెస్) కుతాటి స్వప్న (బీఆర్ఎస్)పై 148 ఓట్ల మెజారిటీ, 2వ వార్డు బూరుగు లత (కాంగ్రెస్) గుళ్ళ అరుణ జ్యోతి (బీఆర్ఎస్)పై 313 ఓట్ల మెజారిటీ, 3వ వార్డు కొండ రజిత (కాంగ్రెస్) లక్కిరెడ్డి తిరుమల (బీజేపీ)పై 40 ఓట్ల మెజారిటీ, 4వ వార్డు పిల్లి తిరుపతి (కాంగ్రెస్) తగరపు లక్ష్మణ్ (బీజేపీ)పై 313 ఓట్ల మెజారిటీ, 5వ వార్డు బొలిశెట్టి రాజు (కాంగ్రెస్) పెరుక భాగ్యరెడ్డి (బీఆర్ఎస్)పై 52 ఓట్ల మెజారిటీ, 6వ వార్డు భూక్య సంపత్ (కాంగ్రెస్) భూక్యా లక్ష్మణ్ సింగ్ (బీఆర్ఎస్)పై 84 ఓట్ల మెజారిటీ, 7వ వార్డు చిత్తారి పద్మ (కాంగ్రెస్) పెరుమాండ్ల రజనీ (బీఆర్ఎస్)పై 50 ఓట్ల మెజారిటీ సాధించారు.రెండో రౌండ్‌లో భాగంగా 8వ వార్డు కేశవేని రజిత (కాంగ్రెస్), 10వ వార్డు సావుల మంజుల (కాంగ్రెస్), 11వ వార్డు పూదరి వరప్రసాద్ (కాంగ్రెస్), 12వ వార్డు కేశవేణి రమేష్ (కాంగ్రెస్), 14వ వార్డు దండి లక్ష్మీ (కాంగ్రెస్) గెలుపు సాధించగా, 9వ వార్డు గడిపే సంపత్ (బీఆర్ఎస్), 13వ వార్డు బొల్లి శ్రీనివాస్ (బీఆర్ఎస్) విజయం సాధించారు. మూడో రౌండ్‌లో 15వ వార్డు ఆకుల రజిత (కాంగ్రెస్) చిత్తారి మంజుల (బీఆర్ఎస్)పై 251 ఓట్ల మెజారిటీ, 16వ వార్డు వైద్యం కిరణ్ (కాంగ్రెస్) కామిరెడ్డి క్రాంతి (బీఆర్ఎస్)పై 13 ఓట్ల మెజారిటీ, 19వ వార్డు బత్తుల రమ (కాంగ్రెస్) బండి పుష్ప (బీఆర్ఎస్)పై 447 ఓట్ల మెజారిటీ, 20వ వార్డు గోపగొని శోభన్ బాబు (కాంగ్రెస్) మేకల వికాస్ యాదవ్ (బీఆర్ఎస్)పై 306 ఓట్ల మెజారిటీ సాధించారు.అయితే 17వ వార్డులో గాదేపాక రవీందర్ (బీఆర్ఎస్) కేడం లింగమూర్తి (కాంగ్రెస్)పై 50 ఓట్లు, 18వ వార్డులో వాలా సుప్రజ (బీఆర్ఎస్) ఐలేని అనిత (కాంగ్రెస్)పై 306 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ గెలుపు సాధించింది. మొత్తంగా కాంగ్రెస్ ఆధిక్యంతో ఎన్నికలు ముగిశాయి. 2014, 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హుస్నాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. 2023 శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ గెలుపొందారు. శాసనసభ ఎన్నికల్లో గెలవడమే కాకుండా రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడంతోపాటు కీలకమైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా హుస్నాబాద్ మున్సిపల్ పట్టణాన్ని అభివృద్ధి దిశలో పనులు చేపడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ పట్టణ ప్రజలు



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగిస్తానని ప్రచారం కొనసాగించారు. అదేవిధంగా ప్రజల మద్దతుతో 20 వార్డుల్లో 16 సీట్లు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు.

# త్రినేత్ర ఫౌండేషన్ (ఎన్జీఓ) హెల్త్ క్యాంపు కు భారీ స్పందన

**బయ్యారం,(నేషనలిస్ట్ వాయిస్),ఫిబ్రవరి 13.**

బయ్యారం గ్రామపంచాయితీలో త్రినేత్ర ఫౌండేషన్,శంకరా కంటి ఆసుపత్రి కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతు బయ్యారం గ్రామ పంచాయితిని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని,మధ్య తరగతి కుటుంబలలో ఉన్న ప్రతి ఒక్కరికి కేంద్రం,రాష్ట్ర పథకాలు అందజేస్తామని,బయ్యారంలో రానున్నా రోజుల్లో నిరుద్యోగమనేది ఉండబోదని అన్నారు.అంతేకాకుండ రైతులకు మరిన్ని సౌకార్యాలు అందేవిదంగా అన్ని పథకాలు అమలుకోసం కృషి చేస్తామని, ఆడబిడ్డలకు,ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించాలని,సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను నిర్మాణం చేస్తానని అన్నారు.గ్రామంలో విద్యార్థులకు అవసరమైన హైటెక్ గ్రంథాలయం, ఇంటర్నెట్ సెంటర్ నిర్మాణం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు ప్రిపరేషన్ అయ్యే స్టూడెంట్స్ కి బయ్యారం లో హైటెక్ కోచింగ్ సెంటర్ ను నిర్మించడానికి గ్రామ పౌరుల సాకారంతో మాత్రమే అవుతుందని ప్రజలు మా పాలక వర్గానికి అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు.డాక్టర్ జక్కుల శోభన్ బాబువైద్య సిబ్బంది,ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,వార్డు సభ్యురాలు, పెద్దినేని శాంత,వెంకటేశ్వరరావు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దిని వెంకటేశ్వర్లు,నందగిరి వెంకటేశ్వర్లు,రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరు సూర్యనారాయణ,తగిర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1 వార్డు నుండి హ్యాట్రిక్ సాధించిన ఎం. లక్ష్మి వెంకటేష్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత కు చెందిన ఎం. లక్ష్మి వెంకటేష్ 1 వార్డు నుండి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి 2013 సంవత్సరంలో వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొందారు. అమరచింత గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన తరవాత 25, జనవరి 2000 లో జరిగిన ఎన్నికలలో ఎం. లక్ష్మి వెంకటేష్ 1 వార్డు నుండి కౌన్సిలర్ గా గెలుపొందారు. 13 ఫిబ్రవరి 2026 న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 1 వార్డు నుండి కౌన్సిలర్ గా విజయం సాధించారు. వరుసగా మూడు సార్లు ఒకే వార్డు నుండి విజయ డంక మోగించారు. ఈ సందర్భంగా సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధితో వారు మాట్లాడుతూ వరుసగా మూడు సార్లు మాకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించిన 1 వ, వార్డు ప్రజలకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదిలాబాద్ మున్సిపోల్ లో రసవత్తరమైన పోరు

## ఆధ్యాంతం ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల పోరు చాలా రసవత్తరంగా సాగింది.ఆధ్యాంతం ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ.చాలా వార్డులలో త్రిముఖ పోటీ నువ్వా నేనా అన్నట్లు కొనసాగింది.ఆదిలాబాద్ లో బిజెపి 21 వార్డులు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది.కాంగ్రెస్ -11,బిఆర్ఎస్- 6, ఏఐఎంఐఎం -6, ఇండిపెండెంట్ -5 వార్డులలో గెలుపొందారు.అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి మరో నలుగురు సభ్యుల అవసరం ఉంది. స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో బిజెపి మున్సిపాలిటీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.ఈ విజయంతో బిజెపి శ్రేణుల సంబరం అంబరాన్ని అంటుకుంది.



# జిల్లా యందు ప్రశాంత వాతావరణంలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ.

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**



జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో,అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని ఆయన అభినందించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంత మైందని వెల్లడించారు. పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలను విజయ వంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు.మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది,భద్రతా సిబ్బంది,సంబంధిత అధికారు లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# గోరీగ హరీష్ మెమోరియల్ 2026 క్రికెట్

## టోర్నమెంట్ ప్రారంభించిన కార్పొరేటర్ తోట రామారావు

**నేషనలిస్ట్ వాయిస్ /ఖమ్మం**



స్థానిక ఖమ్మం:- సారథి నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడి ప్రక్కన గోరిగా హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 బుధవారం ప్రారంభమైందిలిఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లాలి దీ=ూ నాయకులు తోట రామారావు పాల్గొని ఆటలో పాల్గొంటున్న వివిధ టీం లను పరిచయం చేసుకుని వారికిశుభాకాంక్షలుఅభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వివిధ టీమ్ల ప్రతినిధులులిబౌలింగ్ చేయగా జిల్లా దీ=ూ నాయకులు తోట రామారావు బ్యాటింగ్ చేసిలిక్రీడాకారులనుఉత్సాహపరిచారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొనే ఆట క్రికెట్ అని ఈ క్రికెట్ పోటీల్లో అనేకమంది దాతలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తుంటారని. మన ప్రాంతంలో ప్రతి సంవత్సరం అనేక టీముల ఆధ్వర్యంలో మన సారథి నగర్ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ క్రికెట్ నిర్వహించటం చాలా శుభ పరిణామం అని వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో మా వంతు సహాయ సహాకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మధు, మహేష్ రవీందర్, వీరేందర్ ఆకుల సత్యం, నిమ్మల నవీన్, షమ్మీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.





# 2006 లో ఎంపీటీసీ, 2026లో కౌన్సిలర్ గా ఎన్నికైన మెర్వ రాజు.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



అమరచింత మండల కేంద్రనికి చెందిన బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెర్వ రాజు 2006 సంవత్సరంలో బిజెపి పార్టీ నుండి బిజెపి ఎంపిటిసి గా పోటీ చేసి విజయం సాధించారు.మున్సిపాలిటీ ఎన్నికలలో 8 వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసిన మెర్వ రాజు విజయం సాధించారు. ఈ సందర్భంగా అయన సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ నాకు ఓటు వేసి నన్ను కౌన్సిలర్ గా గెలిపించిన 8 వ, వార్డు ప్రజలకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# సిరిసిల్ల బిఆర్ఎస్ కైవసం..

## -వేములవాడ కాంగ్రెస్ ఆధిక్యత

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ కైవసం చేసుకోగా వేములవాడలో కాంగ్రెస్ ఆదిక్యత చాటుకుంది. మ్యాజిక్ ఫిగర్ తక్కువ అవడంతో అక్కడ హంగ్ ఏర్పడింది. దీంతో శిబిరం రాజకీయాలకు తెరలేచింది. సిరిసిల్ల మునిసిపల్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ సత్తా చాటడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ఆదిక్యత చాటుకున్నారు. సిరిసిల్లలో 27 బిఆర్ఎస్, 6 కాంగ్రెస్, 5 బిజెపి, 1 స్వతంత్రులు గెలుపొందారు. వేములవాడ మున్సిపల్ పట్టణం ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 13, బీజేపీ 8, బిఆర్ఎస్ 5, స్వతంత్రులు 2 గెలుపొందారు.




# త్రాగునీటి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ ఆధ్వర్యంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా త్రాగునీటి అభివృద్ధి పనులను ప్రతిపాదించారు. దీనికి ముందుగా వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో సందర్శించి, నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి ప్రణాళిక చేపట్టారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈఈ అనిల్, ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ గంగా మోహన్, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.







# విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తే కేసులు తప్పవు.

## - జిల్లా ఎస్పీ అఖిల మహాజన్

## కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**



ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల విజయాలలో గెలుపొందిన అభ్యర్థులు ఎలాంటి ర్యాలీలను నిర్వహించరాదని,విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.సంబంధిత అధికారుల అనుమతి మేరకే నిర్దేశించిన రోజు మాత్రమే విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలన్నారు.వార్డుల నందు గెలిచిన అభ్యర్థులు టపాకాయలు పేల్చరాదని,పోలీసుల నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజల గుమిగూడి ఉండకుండా ఉండాలన్నారు.ఐ లవ్ ఆదిలాబాద్,కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా,పాలిటెక్నిక్ కాలేజ్ మరియు మావల పోలీస్ స్టేషన్ వద్ద గుమికూడి ఉండకుండా ప్రజలు ఉండాలని సూచించారు.

# అమరచింతలో బిజెపి సంబరాలు.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ 3 స్థానాలను కైవసం చేసుకోవడంతో అమరచింత ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించి బాణ సంచాలు కాల్చి బిజెపి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సినియర్ నాయకులు మహంకాళి శ్రీనివాసులు, క్యామ భాస్కర్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి,తోకలి గణేష్, రాకేష్ శెట్టి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించి నట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటు కుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయ మైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగు లేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయ కత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ది పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడంమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

## నిజాంపేట్‌లో ఉత్సాహంగా ఓటరు నమోదు.

### 10వ రోజుకు చేరిన వర్క్ షాప్

**నేషనలిస్ట్ వాయిస్, నిజాంపేట్ :**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్ పిలుపునిచ్చారు. నిజాంపేట్ డివిజన్‌లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు వర్క్ షాప్ 10వ రోజుకు చేరుకుంది. గత పది రోజులుగా నిజాంపేట్‌లోని వివిధ కాలనీల ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై పద్మ ప్రసాద్ అవగాహన కల్పిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన నూతన ఓటర్ల నమోదు, ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన వారికి చిరునామా మార్పు, ఓటు తొలగింపునకు గురైన వారికి తిరిగి నమోదు చేసుకునే సౌకర్యం. ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు బాలాజీ హిల్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాపును సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజలకు ప్రాథమిక హక్కు అయిన ఓటును కల్పించడంలో భాగస్వామిని కావడం ఒక గొప్ప అనుభూతిగా ఉందనీ, ఈ అవకాశాన్ని నిజాంపేట్ ప్రజలందరూ వినియోగించుకోవాలి పద్మ ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.




## జహీరాబాద్ 8వ వార్డులో ఎంఐఎం జయభేరి...

### 91ఓట్ల మెజారిటీతో సోనమ్మ ఇర్మియా విజయం...

**నేషనలిస్ట్ వాయిస్, జహీరాబాద్ :**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో మజ్లిస్ పార్టీ తన పట్టును చాటుకుంది. పట్టణంలోని 8వ వార్డు నుంచి ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన సూర్యాపేట సోనమ్మ ఇర్మియా ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఓట్ల లెక్కింపులో ఆమె తన సమీప ప్రత్యర్థిపై 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. విజయం అనంతరం సోనమ్మ ఇర్మియా విలేకరులతో మాట్లాతూ.. ఈ గెలుపు తనపై నమ్మకం ఉంచిన వార్డు ఓటర్లదేనని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి ఈ విజయాన్ని అందించారని కొనియాడారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని, వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, సమగ్ర అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. సోనమ్మ విజయంపై ఎంఐఎం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ జహీరాబాద్‌లో సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మద్దతుదారులకు, ఓటర్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## భూమిపై మమకారం.. గుండెల్లో ఆందోళన....

### యాచారం రైతుల కంటతడి...

**నేషనలిస్ట్ వాయిస్, యాచారం:**

అభివృద్ధి పేరిట సాగుతున్న భూసేకరణ యాచారం మండల రైతుల పాలిట శాపంగా మారుతోంది. ముఖ్యంగా కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న తాజా పరిణామాలు రైతులను ఆందోళన బాట పట్టించాయి. అధికారుల తీరుపై స్థానిక రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తహసీల్దార్ అయ్యప్ప, ఆర్‌డిఓ అనంతరెడ్డి పై అధికారుల ఆదేశాలంటూ భూసేకరణకు సహకరించాలని కోరడంపై రైతులు మండిపడుతున్నారు. "మీకు రైతుకు, భూమికి ఉన్న అనుబంధం తెలుసా?" అని వారు ప్రశ్నిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఫార్మా సిటీ భూసేకరణలో ఇస్తామన్న ప్లాట్లు, ఉద్యోగాల హామీలు నేటికీ నెరవేరలేదని, మళ్లీ ఇప్పుడు కొత్తగా భూములు లాక్కోవడానికి రావడం తమను మోసం చేయడమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మార్కెట్ ధర ఎక్కడ ? పరిహారం ఎక్కడ ?**

ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువకు, ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారానికి ఏమాత్రం పొంతన లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్న రైతు కుటుంబాలు, వారిపై ఆధారపడ్డ కూలీల భవిష్యత్తు ఇప్పుడు అంధకారంలో పడింది. భూమి పోతే తమకు సమాజంలో ఉండే గౌరవం ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఆ కుటుంబాల్లోని యువత పరిస్థితి, వివాహం కావలసిన ఆడబిడ్డల భవిష్యత్తు తలచుకుని తల్లిదండ్రులు కంటతడి పెడుతున్నారు. మా కష్టాలు తెలిసిన రైతు బిడ్డలుగా అధికారులైనా, నాయకులైనా మా పక్షాన నిలబడాలి. కానీ రక్షించాల్సిన వారే భక్షిస్తుంటే ఇక మాకు దిక్కు ఎవరు? అని కొత్తపల్లి రైతులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో సామాన్యులను బలి చేయవద్దని, తక్షణమే ఈ భూసేకరణ ప్రక్రియను నిలిపివేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

## భాజాప్తా చెబుతున్నా.... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేస్తాం:

### మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

"ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేందుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "కరీంనగర్ తీర్పు స్పూర్తితో భాజాప్త చెబుతున్నా.... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం."అని చెప్పారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. ఈ సంతోషం పట్టలేనిది. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీగారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం. బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. అభివృద్ధికే మాట్లాడరు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు. కరీంనగర్ ప్రజలను ఆదుకునేది, అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు. 5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం... కరీంనగర్ అభివృద్ధికి రూ.1500 కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నయాపైసా ఇయ్యలేదు. ప్రజలు బేరీజు వేసి ఆశీర్వదించారు. నేను ఒక సామాన్య కార్యకర్తను. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన. రెండుసార్లు ఎంపీగా గెలిచిన. బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించింది ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో 3 గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు. అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు. మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. వారందరి సహకారం తీసుకుంటాం. అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతాం. కరీంనగర్ ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది. బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో



7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు. ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్ లో ఆ పార్టీని బద్దలు కొట్టినం. ఎంఐఎం కు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది. వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు. ఇయాళ వారి పోరాటాలు, త్యాగాలు ఫలించాయి. మొత్తం 66 డివిజన్లలో సర్వే చేసి 56 మందికి కట్టర్ బీజేపీ కార్యకర్తలకే సీట్లు ఇచ్చినం. ఇయాళ 33 మంది గెలిచారు. 100 ఓట్లలోపు తేడాతో మరో 10 మంది బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారు. భాజాప్త చెబుతున్నాం... బరాబర్ గెలిచినం. ఇదంతా ప్రజల ఆశీర్వాదం. ప్రజలకు మోదీపట్ల ఉన్న ప్రేమ, విశ్వాసమే కారణం. కరీంనగర్ స్పూర్తితో జీహెచ్ఎంసీపైనా కాషాయ జెండాను ఎగిరేస్తాం. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు. కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది. సవాల్ చేసి చెబుతున్నాం... బాజాప్తా చెబుతున్నం... హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం. కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్. బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్... నేను మహాశక్తి అమ్మవారిని నమ్ముకున్న. సేవ చేసే అవకాశం కల్పించాలని మొక్కుకున్నా. ఆ తల్లి ఆశీర్వాదం ఈ గెలుపుకు ప్రధాన కారణం. అమ్మవారి దయతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తాం. కరీంనగర్ కార్పోరేషన్ ను ప్రక్షాళన చేస్తాం. ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాం. పార్టీని నమ్ముకుని, చెప్పిన మాట విని నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తాం.

# ముందే చెప్పాం సాధించి చూపించాం

## బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం**



గత 12 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం గుమ్మడిదల జిన్నారం ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారుప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొన సాగిస్తానని హామీ ఇచ్చారు

# ఇంగ్లీష్ భాష మీద పట్టు సాధించాలి

**నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి భూపాల్ పల్లి**

ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష మీద మోజు పెంచుకుని పట్టు సాధించాలని మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల హెచ్ ఎం కే సాంబశివ రావు అన్నారు జాతీయ ఆంగ్ల భాషా దినం ప్రముఖ స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఆంగ్ల భాషా బోధకులు హెచ్ సక్కరం నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో హెచ్ ఎం సాంబశివ రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో ఆంగ్ల భాష తప్పని సరి అని ప్రతి ఒక్కరు ఆంగ్ల భాష ను సులభంగా నేర్చుకోవాలని రోజు గంట పాటు ఆంగ్లం చదవాలని వార్తలు మరియు వార్త పత్రికలు చదవాలని అన్నారు వివిధ తరగతుల విద్యార్తులు ఆంగ్ల భాష కి చెందిన పద్యాలు కవితలు గ్రామర్ మరియు సరోజని నాయుడు ఆంగ్ల భాష కు చేసిన సేవలు కొనియాడారు కార్యక్రమం లో అనిల్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్ర కళ పెనుకుల యాదగిరి గొంతి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు




# ఆర్థిక భద్రత మీ హక్కు.. వాకథాన్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఆర్థిక అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట హెడ్ క్వార్టర్స్ లో బస్టాండ్ ఏరియా నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అన్ని బ్యాంకుల సిబ్బంది, ఎస్ఎస్సి మెంబర్స్ ఫార్మర్స్ స్టూడెంట్స్ ప్రజలు భాగస్వాములయ్యారు. లిమొబైల్ ఫోన్లకు వచ్చే ఓటీపీ అనేది షేర్ చేయకండి ఆర్థిక అవగాహన కలిగి ఉండండి. ఆర్థిక భద్రత మీ హక్కులి అని స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఎస్ఐ రాహుల్ రెడ్డి, బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్మల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సొంత వార్డులో బీజేపీ ఓటమి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ ఫిబ్రవరి 13.**


నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి చెందిన గాజులపేట (35వ వార్డు)లో ఆ పార్టీ అభ్యర్థి సంధ్యారాణి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిని నుజత్ పర్వీన్ 596 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎమ్మెల్యే తన సొంత వార్డులో అభ్యర్థిని గెలిపించుకోలేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలోని సినారె కళామందిరాల్లో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భీంగల్ మున్సిపల్ లో కాంగ్రెస్ విజయం..

## కాంగ్రెస్ నాయకులు పార్టీ సంబరాలు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాల్కొండ మండలం వన్నెల్ బి ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ను గెలిపించిన భీంగల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శుక్రవారం స్థానిక టీటీడీసీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్,ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల అధికారులు,సిబ్బంది,అభ్యర్థులు,ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో అమరచింత ఓటర్లు భిన్నమైన తీర్పునిచ్చారు.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీలోని 10 వార్డులకు ఈ నెల 11 న, ఓటింగ్ జరిగింది. వివిధ వార్డులలో పోటీ చేసిన అభ్యర్థుల ఓట్ల లెక్కింపు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ఫలితాలు భిన్నమైన తీర్పును ఓటర్లు ఇచ్చారు. మొత్తం 10 స్థానాలకుగాను బి. ఆర్. ఎస్, 3 కాంగ్రెస్3, బిజెపి 3, సిపిఎం 1ని కైవసం చేసుకున్నవి. మున్సిపాలిటీ చెర్మన్ పదవి దక్కించుకోవలంటే 6 స్థానాలు అవసరం ఎవరికి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో చైర్మన్ పదవిని ఎవరు దక్కించుకుంటారో అని ఉత్కంఠం నెలకొంది.




# శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ఘనంగా సరస్వతి వార్షికోత్సవం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో సరస్వతీ విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞము నిర్వహించి గణేష్ విగ్రహాన్ని పున ప్రతిష్టించారు. పాఠశాలలో అమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, వెంకటేశ్వర హై స్కూల్ హెడ్ మాస్టర్ కే సుబ్బారెడ్డి, మదర్ థెరిసా హైస్కూల్ హెడ్ మాస్టర్ నర్సింహారెడ్డి లు పాల్గొన్నారు.



# "మహా శివరాత్రి" జాతరకు సర్వం సన్నద్ధం

## : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

ప్రసిద్ధ దక్షిణ కాశీ క్షేత్రం వేములవాడలో ఈ నెల 14, 15,16 తేదీల్లో మహాశివరాత్రి జాతర వేడుకలు వైభవోపేతంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, జాతర నిర్వహణలో పాల్గొంటున్న సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతర గ్రౌండ్ పరిసరాలు, శివార్చన స్టేజ్, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టాయిలెట్లు, చలువ పందిళ్లు, జల ప్రసాదం పంపిణీ కేంద్రాలు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయాలు, భీమేశ్వర దేవాలయం పరిసరాలు, భక్తులకు మార్గదర్శనం చేసే సూచిక బోర్డులు, షవర్స్, అదనంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. షిఫ్ట్ల వారీగా సిబ్బంది ఉండాలని అన్నారు. త్రాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు.పరిశీలనలో ఆర్డీఓ రాధాభాయి, ఈఓ రమాదేవి, డీఆర్డీఓ గీత, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, పంచాయత్ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ కిషోర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఆలయ ఈఈ రాజేష్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, తహసీల్దార్ జయంత్ పాల్గొన్నారు.

# ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే

## 23 పరుగుల తేడాతో విజయం



టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన విజయం నమోదైంది. పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు పసికూన జింబాబ్వే షాకిచ్చింది. కొలంబో వేదికగా శుక్రవారం ఆసీస్?తో జరిగిన మ్యాచ్?లో జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. 170 పరుగుల ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3, మసకజ్దా, ర్యాన్ బర్ల్ తలో వికెట్ దక్కించుకున్నారు. 170 పరుగుల ఛేదనలో కంగారూలకు పవర్? ప్లేలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. జింబాబ్వే బౌలర్ల దాటికి ఆసీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో ఓవర్ తొలి బంతికే జోష్ ఇంగ్లిష్ (8 పరుగులు)ను ముజర్బానీ ఔట్ చేసి జింబాబ్వేకు తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం స్వల్ప వ్యధిలోనే కామెరూన్ గ్రీన్ (0), టిమ్ డేవిడ్ (0), ట్రావిస్ హెడ్ (17 పరుగులు) పెవిలియన్?కు చేరారు. దీంతో 4.3 ఓవర్లకే ఆసీస్ 29- 4తో నిలిచింది. ఇలా పవర్ ప్లేలోనే పీకల్లోతు కష్టాల్లో మునిగిన ఆసీస్?ను గ్లెన్ మ్యాక్స్?వెల్ (31 పరుగులు), మ్యాట్ రెన్?షా (65 పరుగులు, 44 బంతుల్లో) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఇంకో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును నడిపించారు. ఐదో వికెట్?కు 75 పరుగులు జోడించారు. క్రీజులో మ్యాక్సీ- రెన్?షా ఉండడంతో ఆసీస్ విజయంపై అనుమానాల్లేవ్. కానీ 15వ ఓవర్లో ర్యాన్ బర్ల్ జింబాబ్వేకు బ్రేక్ ఇచ్చాడు. అతడు క్రీజులో కుదురుకున్న మ్యాక్స్?వెల్?ను ఔట్ చేశాడు. ఆ తర్వతి ఓవర్లోనే కొత్త బ్యాటర్ మార్కస్ స్టాయినిస్ (6)ను మసకజ్దా పెవిలియన్ చేర్చాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జింబాబ్వే విజయంపై ఆశలు చిగురించాయి. కానీ క్రీజులో రెన్?షా ఉండడంతో అటు ఆసీస్ కాస్త ధైర్యంగానే ఉంది. అయితే కంగారూలపై పైచేయి సాధించేందుకు జింబాబ్వేకు ఎంతో సమయం పట్టలేదు. పట్టువీడకుండా పోరాడిన జింబాబ్వే చివర్లోనూ వరుస వికెట్లు కూల్చి సంచలన విజయం నమోదు చేసింది. ఆసీస్ చివరి ఆరు వికెట్లను 40 పరుగులు వ్యవధిలోనే కోల్పోయింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64 పరుగులులి) హాఫ్ సెంచరీతో రాణించగా, మరుమాని (35 పరుగులు), ర్యాన్ బర్ల్ (35 పరుగులు), సికిందర్ రజా (25 పరుగులు) ఆకట్టుకున్నారు. ఆసీస్ బౌలర్లలో స్టానియిస్, గ్రీన్ చెరో 1 వికెట్ పడగొట్టారు. టీ20 వరల్డ్?కప్?లో ఆసీస్?కు షాకివ్వడం జింబాబ్వేకు ఇది రెండోసారి కావడం విశేషం. ఇప్పటిదాకా పొట్టికప్పులో ఆసీస్?తో రెండుసార్లు తలపడగా రెండుసార్లూ జింబాబ్వేనే నెగ్గింది. ఇంతకుముందు 2007 వరల్డ్?కప్?లో కంగారూ జట్టుపై జింబాబ్వే నెగ్గింది. అలా టీ20 ప్రపంచకప్?లో ఆస్ట్రేలియాపై 100 శాతం స్ట్రైక్? రేట్?తో విజయాలు సాధించిన ఏకైక టీమ్?గా జింబాబ్వే రికార్డ్ సృష్టించింది. కాగా, ఈ మ్యాచ్?లో ముజర్బాని 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు పూర్తి చేసిన మూడో బౌలర్?గా ఘనత సాధించాడు.

# ఫిబ్రవరి 15న భారత్, పాక్ మ్యాచ్



టీ20 ప్రపంచ కప్ 2026 లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ దగ్గర పడుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు భారత్, పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అంతా టెన్షన్ పడ్డారు. కానీ పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో పాక్ జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడేందుకే చెప్పింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది గ్రూప్-ఎ లో జరుగుతున్న లీగ్ మ్యాచ్, కానీ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాది జట్ల పోరు తక్కువ కాదు. ఈసారి టీ20 ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక నిర్వహిస్తున్నాయి. భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఈ పరిస్థితిలో, భారత జట్టు తన మొదటి రెండు మ్యాచ్‌లను భారత్ వేదికగా ఆడింది. కానీ పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమిండియా జట్టు శ్రీలంకకు వెళుతుంది. రెండు మ్యాచ్ లలో నెగ్గిన భారత్ ఆదివారం తమ మూడో మ్యాచులో పాక్‌తో తలపడుతుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తోంది. గెలిచిన రెండు మ్యాచ్‌లలో జట్టు కొన్ని లోపాలు కనిపించినా, తక్కువ సమయంలోనే వాటిని అధిగమించి ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్ అటాక్‌తో భారత్‌కు విజయాలు వస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు కప్పును నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. ఫాస్ట్ బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రభావం చూపుతారు. మరోవైపు పాకిస్తాన్ జట్టు కూడా కప్పు కొట్టాలని భావిస్తోంది. పాక్ జట్టు కూడా టోర్నీలో 2 మ్యాచ్‌లు గెలిచింది. కొత్త నాయకత్వంలో జట్టు సంయమనం, దూకుడు మధ్య బ్యాలెన్స్ చూపించింది. షాహీన్ అఫ్రిది, నసీమ్ షా ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యర్థి జట్టుకు ఛాలెంజ్ విసురుతాయి. దాంతో ఆదివారం జరగనున్న భారత్, పాక్ మ్యాచ్ పై ఆసక్తి పెరుగుతోంది. కొలంబో పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలం. కనుక మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ల పాత్ర చాలా ముఖ్యం. ఒత్తిడిని తట్టుకుని మిడిల్ ఓవర్లు ఆడిన జట్టు విజయం సాధించవచ్చు. ప్రపంచ కప్‌లో భారత్ పైచేయి సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, పాకిస్తాన్ కూడా అంచనాలు లేకుండా బరిలోకి దిగి సంచనాలు చేస్తుందని తెలిసిందే. గ్రూప్ స్టేజీ నుంచి సూపర్ 8కు వెళ్లే జట్లు కూడా ఇవే. అయితే ఆ మ్యాచ్ నెగ్గిన టీం దాదాపుగా సూపర్-8 బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. భారత్, పాక్ జట్లు ఫిబ్రవరి 15న తలపడతాయి. టాస్ సాయంత్రం 6:30 గంటలకు వేయనుండగా, రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మెగా మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో లైవ్ చూడవచ్చు

# నా ఆటకు దిష్టి పెట్టకండి

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా



తన ఆటకు దిష్టి తగలవద్దని టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అన్నాడు. ప్రస్తుతం తాను సూపర్ ఫామ్‌లో ఉన్నానని, బ్యాటింగ్, బౌలింగ్‌లో మంచి టచ్‌లో కనిపిస్తున్నానని తెలిపాడు. ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పిన హార్దిక్ పాండ్యా.. ఐసీసీ టీ20 ప్రపంచకప్ కోసం ఆర్మీ తరహా ట్రైనింగ్ తీసుకున్నట్లు వెల్లడించాడు. గ్రూప్-ఏలో భాగంగా న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 93 పరుగుల తేడాతో నమీబియాను చిత్తు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హార్దిక్ పాండ్యా(52, 2/21) ఆల్‌రౌండ్‌షోతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పాడు. 'నేను నా ఆటను ఆస్వాదిస్తున్నాను. ఈ టోర్నీ కోసం గత రెండు నెలలు తీవ్రంగా కష్టపడ్డాను. నా ఆటకు దిష్టి తగలకూడదు. అంతా సవ్యంగా సాగుతోంది. నేను ఎప్పుడూ ఒక బ్యాటర్‌గా గర్వపడుతుంటాను. నా ఆట తీరు క్లిక్ అయినప్పుడు.. కేక్‌పై ఉండే అదనపు తీపి లాంటి అనుభూతి కలుగుతోంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. ఇందుకోసం నేను చాలా కష్టపడ్డాను. ఫిట్‌నెస్ కోసం పడే శ్రమను ఇష్టపడుతాను. దేశం కోసం ఆడటమే నా తొలి ప్రాధాన్యత. టోర్నీకి నెల రోజుల ముందే నేను ఆర్మీ తరహా శిక్షణా శిబిరంలో పాల్గొంటాను. మాకు చాలా ఆప్షన్లు ఉన్నాయి. పేసర్లు, స్పిన్నర్ల విభాగం పటిష్టంగా ఉంది. వరుణ్, అక్షర్, కుల్దీప్ యాదవ్ కూడా అద్భుతమైన ప్రదర్శన చేశారు. వరుసగా ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా లేవు. ఈ రోజు వికెట్‌పై బంతి ఆగుతూ వచ్చింది. మనం కేవలం పరిస్థితులకు అనుగుణంగా మారి నైపుణ్యంతో రాణించాలి. రాబోయే మ్యాచ్‌లకు మరికొంత ఫ్లాట్ వికెట్లు ఉండాలని కోరుకుంటున్నాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

# రోహిత్ రికార్డు సమం చేసిన ఇషాన్



టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా కుర్రాడు ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. స్టేడియం నలుమూలలా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ నమీబియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న ఇషాన్, ఓవరాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులు చేసి భారత్‌కు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏదైనా ఉందంటే అది పవర్‌ప్లే చివరి ఓవరే. నమీబియా బౌలర్ జేజే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో ఇషాన్ కిషన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. మొదటి బంతి డాట్ అయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి మొత్తం ఆ ఓవర్‌లో 28 పరుగులు పిండుకున్నాడు. దీనితో టీ20 ప్రపంచకప్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ శర్మ (2024 వరల్డ్ కప్) రికార్డును ఇషాన్ సమం చేశాడు. ఈ జాబితాలో 36 పరుగులతో యువరాజ్ సింగ్ (2007) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో 250 పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసుకున్న అతను, మొత్తం ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లేలోనే జట్టు స్కోరును వందకు చేరువ చేయడం వల్ల భారత్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించింది. పవర్‌ప్లేను ఎలా వాడుకోవాలో ఇషాన్ తన ఇన్నింగ్స్ ద్వారా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. నిజానికి ఇషాన్ కిషన్ గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. క్రమశిక్షణ చర్యలు, ఫామ్ లేమి వంటి కారణాలతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి మళ్లీ నేషనల్ టీంలోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన ఇషాన్, ఇప్పుడు వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలో సత్తా చాటడం విశేషం. టీమిండియా టాప్ ఆర్డర్‌లో ఇలాంటి అగ్రెసివ్ బ్యాటర్ ఉండటం జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. సూపర్ 8 దిశగా సాగుతున్న భారత్‌కు ఇషాన్ ఫామ్ చాలా ముఖ్యం. నమీబియా వంటి చిన్న జట్లపైనే కాకుండా పెద్ద జట్లపై కూడా ఇలాగే ఆడితే భారత్ రెండోసారి టీ20 కప్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ఇండియా పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇషాన్ లాంటి ఆటగాళ్లు క్లిక్ అయితే ప్రత్యర్థి ఎవరైనా సరే వణకాల్సిందే.



# రాజస్థాన్ రాయల్స్ కొత్త సారథిగా రియాన్ పరాగ్?!

రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఒక సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. యువ ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ జట్టు కొత్త కెప్టెన్‌గా నేడు అనగా ఫిబ్రవరి 13 సాయంత్రం నాటికి అధికారికంగా ఎంపిక కానున్నారు. యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా వంటి హేమాహేమీల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ పరాగ్ వైపు మొగ్గు చూపడం విశేషం. 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి రాజస్థాన్ రాయల్స్‌తోనే ఉన్న రియాన్ పరాగ్‌పై ఫ్రాంచైజీకి ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైంది. రాజస్థాన్ రాయల్స్ థింక్ ట్యాంక్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. కెప్టెన్సీ రేసులో స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, అనుభవజ్ఞుడైన రవీంద్ర జడేజా పేర్లు వినిపించినా.. ఫ్రాంచైజీతో పరాగ్‌కు ఉన్న సుదీర్ఘ అనుబంధం అతనికి ప్లస్ అయ్యింది. 2025 సీజన్ వేలానికి ముందు == పరాగ్‌ను ఏకంగా రూ.14 కోట్లకు రిటైన్ చేసుకుంది.గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. "నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము" అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది. గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. "నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము" అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది.

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ




విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు.సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

## ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్



అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

# ఓటిటిలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది.ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జీ5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్డించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నామని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.






# రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు

బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷–గ్గ÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు.




# ఓటిటిలో కాదు.. నేరుగా థియేటర్లకే

## మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని విడుదల

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెళిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది.మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷–లాన్ చేసిన ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656